వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 17: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంబీఏ ఈవినింగ్, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, ఈ నెల 23లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

నేడు గోల్కొండలో నాలుగో బోనం

మెహిదీపట్నం: గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢ బోనాల్లో భాగంగా గురువారం నాలుగో బోనం పూజ జరుగనున్నది. నగరం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్ తెలిపారు.

బోనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట్, జూలై 17: ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో ఈ నెల 21, 22న జరిగే మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు హాజరుకావాలని కోరుతూ దేవాలయం ఈవో మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వానాన్ని అందజేశారు. ఈ క్రమంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వేద పండితులు ఆశీర్వచనాలు చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ... అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారని వారు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లలో తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ సభ్యులు కామేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు, శ్రీహరి, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, ఆకుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దక్కన్ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో ..

ఈ నెల 21న జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని దక్కన్ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆహ్వానించారు. మారేడ్‌పల్లిలోని తన నివాసంలో కలిసి ఎమ్మెల్యేకు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ధరం వీర్ ఆర్య, సభ్యులు రఘుమోహన్, సీకే నర్సింగ్, దయాసంద్, కమల్‌కుమార్ పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఆహ్వానం అందజేస్తున్న ఈవో మనోహర్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి

బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే శ్రీ గణేశ్

మూడో వార్డులోని మడ్‌పోర్టు బస్తీలో స్థానిక మహిళలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

మారేడ్‌పల్లి/బొల్లారం, జూలై 17: కంటోన్మెంట్ మూడో వార్డు మడ్‌పోర్టు , కొమురయ్య హట్స్, అంబేద్కర్ హట్స్ తదితర ప్రాంతాల్లో బుధవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బస్తీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, దోమల బెడద, నల్లాల సమస్యలను స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. బస్తీలో మంచినీటి ట్యాంక్ పగిలిపోయిందని.. వాటి స్థానంలో నూతన వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా స్థానికంగా ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కాళ్లు పడిపోయి మంచానికే పరిమితం కావడంతో ఎమ్మెల్యే అతడిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

అర్హులకు ఇండ్లు కేటాయిస్తాం

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయిస్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.బుధవారం ఏడో వార్డు పరిధిలోని సాయిబాబా హట్స్‌కి చెందిన బస్తీవాసులు ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ని కలిసి ఇండ్ల పట్టాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,చిన్న రాయుడు, సురేష్,నాగయ్య, చెన్నమ్మ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతరకు ఆహ్వానం: ఈ నెల 21న జరిగే సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు హాజరు కావాలని కోరుతూ టీ.పీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమకు దేవాలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. –అమీర్‌పేట్, జూలై 17

సమ సమాజం కోసం పండుగ సాయన్న కృషి

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 17: పేదల పెన్నిధి పండుగ సాయన్న జయంతిని ఉస్మానియా యూనివర్సిటీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఓయూ జేఏసీ నాయకుడు రెడ్డి శ్రీను ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్డి శ్రీను మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో పేద కుటుంబంలో జన్మించిన పండుగ సాయన్న తన చిన్నతనం నుంచే పేదరికంలో ఉన్న ప్రజలకు ఆకలి తీర్చడం కోసం అక్రమార్కుల అక్రమ సొమ్మును దోచి, పేద ప్రజలకు పంచిన మహాయోధుడని కొనియాడారు. 150 ఏళ్ల క్రితమే సమ సమాజం కోసం ఆలోచించి, అమలు చేసిన మహావ్యక్తి ఆయన అని ప్రశంసించారు. పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్యాంక్‌బండ్‌పై సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సాయన్న జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండ్లపల్లి శ్రీను, అల్లుడు జగన్, నిజ్జన రమేశ్, ప్రకాశ్, అంజి, వెంకట్, స్వామి పాల్గొన్నారు.

పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు

లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

సమావేశానికి హాజరైన భవన నిర్మాణ కార్మికులు

అడ్డగుట్ట, జూలై 17: నిర్మాణ రంగంలో పని చేసే భవన నిర్మాణ కార్మికులకు లేబర్ అడ్డాలపై మౌలిక సదుపాయాలు కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గౌరీ నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అడ్డగుట్టలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అతి పెద్ద రంగమైన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు లేబర్ అడ్డాలపై మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయని, కానీ తమ సమస్యలు మాత్రం పరిష్కారమవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాకాల యాదగిరి, కొండల్ బాలరాజు, అంజయ్య, కుమారస్వామి, వెంకటేశ్ పాల్గొన్నారు.

అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలోనే గణేశ్ ఉత్సవాలు

ఖైరతాబాద్: ఖైరతాబాద్ గణేశుడి నవరాత్రోత్సవాల 70 ఏండ్ల చరిత్రలో ఈ ఏడాది అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ, నూతన కమిటీల మధ్య బుధవారం వాగ్వాదం జరిగింది. అయితే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జోక్యంతో ఇరువర్గాలతో కలిపి అడ్‌హక్ కమిటీ వేశారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంతో శాంతించారు. కాగా వేడుకల నిర్వహణ తొలిసారిగా అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో జరుగనుంది. చైర్మన్ సింగరి రాజ్‌కుమార్ నేతృత్వంలో 100 మంది సభ్యులతో కమిటీ పనిచేస్తుందని ఎమ్మెల్యే దానం పేర్కొన్నారు. కొందరు ఇతర ఆలయాల కమిటీ బాధ్యులు సైతం ఈ కమిటీలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నారని, అది సాధ్యం కాదని దివంగత సింగరి సుదర్శన్ కుమార్తె, ఉత్సవ కమిటీ సభ్యురాలు వీణా మాధురి ప్రశ్నించారు. గతంలో మాదిరిగానే స్థానిక బస్తీవాసుల భాగస్వామ్యంతో వేడుకలు నిర్వహించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. 1954 నుంచి సింగరి కుటుంబ సభ్యులు వారసత్వంగా 69 ఏండ్ల పాటు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్తీవాసుల భాగస్వామ్యంతో వేడుకలు నిర్వహిస్తున్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 17: రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు మంత్రిని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి నిరుద్యోగులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించి, జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వేణు గోపాల్, శివశంకర్, సురేశ్, రవీందర్, రాజేందర్, కుమార్, శ్రీనివాస్, ప్రసాద్, సంతోష్, మహేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం సంతాప దినాలు

మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన పీర్లను ఎమ్మెల్యే శ్రీ గణేష్ దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కంటోన్మెంట్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. – మారేడ్‌పల్లి

బోయిగూడలో ..

బన్సీలాల్‌పేట్‌లో..

కేంద్రంపై పోరాటం చేస్తాం

కాచిగూడ : బీసీల హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఐక్యంగా పోరాడినప్పుడే విజయం సాధిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. కులగణన చేయకపోతే బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఏడు రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానం చేశాయని, ప్రధాని బీసీగా ఉండి బీసీలకే అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి చేపడుతామన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ముమ్మరంగా ఫీవర్ సర్వే

జూబ్లీహిల్స్, జూలై 17: సీజనల్ వ్యాధులపై వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే చేపడుతున్నారు. అమీర్‌పేట్, శ్రీరాంనగర్ క్లస్టర్ల ఆధ్వర్యంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఇంటింటికీ సర్వే చేస్తున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదవుతున్న ఫీవర్ కేసులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతున్నారు. జూబ్లీహిల్స్ సర్కిల్ నందినగర్‌లో డెంగీ పాజిటివ్ కేసులు నమోదవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే అవి మైగ్రేషన్ కేసులని, సంబంధిత వ్యక్తులు తమ రాష్ట్రాలకు వెళ్లిపోయారని అధికారులు తెలిపారు. దీంతో ఎంటమాలజీ అధికారులు నందినగర్, గౌరీశంకర్‌నగర్ లలో డెంగీ స్ప్రే ఆపరేషన్ చేపట్టారు.

సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

తొలి ఏకాదశి..ప్రత్యేక పూజలు

మారేడ్‌పల్లి/బన్సీలాల్‌పేట్, జూలై 17: రెజిమెంటల్‌బజార్‌లోని శ్రీ పాండు రంగ విఠలేశ్వ స్వామి ఆలయంలో బుధవారం తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సుప్రభాతం, తిరువారాధన, సేవాకలం, నివేదన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ ఈఓ సత్యనారాయణ వెల్లడించారు.

సాయిబాబా ఆలయంలో..

పద్మారావునగర్‌లోని డాక్టర్ సాయికుమార్ వ్యాధి నివారణ ఆశ్రమంలో శ్రీసాయి సప్తాహ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురుపౌర్ణమి సందర్భంగా ఏడు రోజుల పాటు ఆశ్రమ ఆవరణలో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం శ్రీసిద్ధి వినాయక సేవ జరిగింది. ఆశ్రమ ఆవరణలో ఉన్న రావి, వేప చెట్లను లక్ష్మీనారాయణలు అలంకరణ చేశారు. ఆశ్రమ ఉత్తరాధికారి శ్రీకీర్తిమా ఆధ్వర్యంలో మండపారాధన, నవగ్రహ పూజ నిర్వహించిన అనంతరం, వందలాది మంది భక్తుల సమక్షంలో సద్గురు డాక్టర్ సాయికుమార్ బాబా స్వయంగా శ్రీసాయి లక్ష్మీనారాయణ కల్యాణం వైభవంగా నిర్వహించారు. ప్రముఖ వాస్తు పండితులు దంతూరి పండరినాథ్ హాజరయ్యారు. మధ్యాహ్నం అన్నదాన సేవ జరిగింది. సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ సేవ నిర్వహించారు.

పాండు రంగా విఠలేశ్వస్వామి ఆలయంలో జరిగిన ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

లక్ష్మీనారాయణుల కల్యాణం నిర్వహిస్తున్న సద్గురు డాక్టర్ సాయికుమార్

సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో..

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌ను శాలువాతో సత్కరిస్తున్న గ్యారీసన్ వెస్లీ చర్చి పాస్టర్ రాజేశ్వర్ సాల్మన్,చర్చి సభ్యులు

బొల్లారం,జూలై 17:క్రిస్టియన్ డెమోక్రటిక్ మూమెంట్ ఆధ్వర్యంలో బుధవారం తిరుమలగిరి గ్యారీసన్ వెస్లీ చర్చిలో సెయింట్ థామస్ సంస్మరణ సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్,డాక్టర్ జాన్‌క్రిస్టోపర్,వీర రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ..విద్య,ఉపాధి కల్పన పరంగా మైనార్టీ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్యారీసన్ వెస్లీ చర్చి ప్రెస్బిటర్ ఇన్‌చార్జీ పాస్టర్ రాజేశ్వర్ సాల్మన్,పురుషోత్తం,చార్లెస్ ఏబేలు,సుదేష్,బెనర్జీ బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ కళాకారుడు నరేశ్ మృతి

ఖైరతాబాద్, జూలై 17: తెలంగాణ ఉద్యమ కళాకారుడు వేముల నరేశ్ మృతి చెందారు. కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నరేశ్‌ను కుటుంబ సభ్యులు నిమ్స్ దవాఖానలో చేర్పించారు. చికిత్స అందిస్తుండగా, బుధవారం మృతిచెందాడు. 2003-04లో నల్గొండ జిల్లా దేవరకొండలోని రాచకొండ ప్రాంతంలో యూరేనియం తవ్వకాలను నిరసిస్తూ చేపట్టిన పాదయాత్రలో ఆయన తెరపైకి వచ్చారు. నరేశ్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు అభిమానులు, కళాకారులు సంతాపాన్ని తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తాం

మెహిదీపట్నం: బస్తీల్లో సమస్యలు పరిష్కరిస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం హుమాయూన్‌నగర్ బస్తీ ప్రజలు ఎమ్మెల్యేను కలిసి సమస్యలు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటానన్నారు.

IN THE COURT OF HON'BLE PRINCIPLE FAMILY COURT JUDGE AT : SECUNDERABAD

F.C.O.P. No 56 OF 2023.

Between:
Mrs. JESSY VERONICA,
W/o. Rozario Michal,
D/o. Mr. Michael Tiernan,
Aged about 35 Years,
R/o H.No. 10-5-744/A/5,
Near Saibaba Temple,
Tukaram Gate Bowenpally,
Secunderabad,
Telangana State-500050
...Petitioner.

AND

Mr. ROSARIO MICHAL,
S/o. Michal Pascal,
Koukoor Village, Sarath Nagar,
Shameerpet, Medchal Malkajgiri District,
Telangana State. ... RESPONDENT

PUBLIC NOTICE

As per the instructions of the Hon'ble Principal Family Court, Secunderabad ordered to giving a public notice publication in Namaste Telangana to the General Public hereby informed that the above petitioner filed divorce petition against Rosario Michal u/s 10 (1) (x) of Indian Divorce Act 1869. Summons served to Rosario Michal, but it was return unclaimed, as per the order of the Honorable Court Mr. Rosario Michal must attend the court on 08-08-2024 without fail.

//BY ORDER OF THE COURT//

Counsel for Petitioner
Sd/- K. MURALIDHAR
Advocates.